తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల    కామారెడ్డి

పెద్దపల్లి | జగిత్యాల

సోమవారం

05 అక్టోబర్ 2026

పేజీలు : 8

Follow :


# వేములవాడ పట్టణాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు

**○ క్రీడా పోటీల నిర్వహణ, నియోజకవర్గ అభివృద్ధిపై సుదీర్ఘ చర్చ ○ విలేకరులతో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆత్మీయ సమావేశం**



వేములవాడ(జనంసాక్షి):వేములవాడ పట్టణంలో ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రింట్ , ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ కళాశాల మైదానంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి క్రీడా పోటీల నిర్వహణ తీరుతో పాటు నియోజకవర్గం, వేములవాడ పట్టణ అభివృద్ధిపై జర్నలిస్టులతో విస్తృతంగా చర్చించారు. ముందుగా స్థానికంగా కొనసాగుతున్న రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు ప్రశాంతంగా, అట్టహాసంగా సాగేందుకు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, మెరుగైన ఏర్పాట్లపై పత్రికా ప్రతినిధులతో ప్రత్యేకంగా చర్చించి వారి నుంచి పలు సలహాలు, సూచనలు స్వీకరించారు. క్రీడాకారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసేందుకు మీడియా సహకారం ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు.? అనంతరం వేములవాడ నియోజకవర్గంలో ఎదురవుతున్న పలు సమస్యలు, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ఎమ్మెల్యే మాట్లాడారు. ముఖ్యంగా రాజరాజేశ్వర స్వామి దేవస్థాన అభివృద్ధి, వేములవాడ పట్టణ సుందరీకరణ, రహదారుల విస్తరణ, తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ ఆధునీకరణ తదితర కీలక పట్టణాభివృద్ధి పనుల పురోగతిని వివరించారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో జర్నలిస్టులు వహిస్తున్న పాత్రను అభినందించిన ఆది శ్రీనివాస్, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ?ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణానికి చెందిన ప్రింట్ , ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వేం నరేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన రామడుగు సర్పంచ్

**రామడుగు (జనంసాక్షి):**

ప్రభుత్వ సలహాదారు, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డిని హైదరాబాద్‌లోని వారి యొక్క నివాసంలో రామడుగు గ్రామ సర్పంచ్ ఎండి మొయిజ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు.



# క్రీడాకారులు క్రీడాస్ఫూర్తి చాటాలి

**- మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ పిలుపు**



వేములవాడ, అక్టోబర్ 4(జనం సాక్షి)
వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ఆదివారం మూడో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా వేములవాడ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ నాయకులతో కలిసి మైదానాన్ని సందర్శించారు. మ్యాచ్‌ల ప్రారంభానికి ముందు క్రీడాకారులను పరిచయం చేసుకుని, వారికి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కనికరపు రాకేష్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లోని దాగివున్న ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి రాష్ట్రస్థాయి పోటీలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ, క్రీడాస్ఫూర్తితో ఆడి విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి విచ్చేసిన క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వసతి, భోజనం, ఇతర సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. ఈ పోటీల్లో రాష్ట్రవ్యాప్తంగా 68 జట్లకు చెందిన దాదాపు 1,300 మంది క్రీడాకారులు పాల్గొని హోరాహోరీగా తలపడుతున్నారు. మైదానంలో కబడ్డీ మ్యాచ్‌లు అత్యంత ఆసక్తికరంగా సాగుతుండటంతో క్రీడాభిమానులు, ప్రేక్షకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆటగాళ్లను ప్రోత్సహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, నిర్వాహకులు పాల్గొన్నారు.



## ఐపీఎస్ వేదికగా థాంగ్-టా సమరం

**సుల్తానాబాద్,అక్టోబర్ 04(జనంసాక్షి) :**
స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల వేదికగా ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్థాయి థాంగ్-టా మార్షల్ ఆర్ట్స్ పోటీలు ఆదివారం ఉత్సాహంగా నిర్వహించారు. అండర్-14, అండర్-17 బాలబాలికల విభాగాల్లో క్రీడాకారులు హోరాహోరీగా తలపడ్డారు. పోటీలను పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్‌కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ, జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి కనుకుంట్ల లక్ష్మణ్,కరీంనగర్ జిల్లా థాంగ్-టా అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వికాస్ కుమార్, చందు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి పోటీలు దోహదపడతాయని అన్నారు. క్రీడలతో శారీరక దారుఢ్యంతోపాటు క్రమ శిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని పేర్కొన్నారు. క్రీడాకారులు క్రమం తప్పకుండా సాధన చేసి ఉన్నత స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో మ్యాచ్ రెఫరీలు లింగమూర్తి, గణేష్, కోచ్‌లు, వ్యాయామ ఉపాధ్యాయులు వెంకటేష్, కుమార్, విష్ణు, సుష్మా రెడ్డి, విజయ్, వెంకటేష్, రాకేష్, వినయ్, సత్యం,శివ,సతీష్,రణధీర్,డాకారులు పాల్గొన్నారు.

# ముగిసిన రెడ్ క్రాస్ సొసైటీ ఎన్నికలు

**○మొత్తం ఓట్లు 9823. పోలైన ఓట్లు 1552 ○ షురువైన కౌంటింగ్**



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 04 జనం సాక్షి:**
నిజామాబాద్ రెడ్ క్రాస్ సొసైటీ మేనేజింగ్ కమిటి ఎన్నికలు ముగిసాయి. ఆదివారం జిల్లా కేంద్రంలోని హరి చరణ్ మార్వాడి స్కూల్ లో ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పోలింగ్ మధ్యాహ్నం 3 గంటల వరకు సాగింది. చాలామంది ఆలస్యంగా వచ్చిన నిర్ణీత సమయానికి ముందు పోలింగ్ కేంద్రానికి రావడంతో వారికి ఓటు హక్కును వినియోగించుకొని నే హక్కులు కల్పించారు. 9823 మంది సభ్యులు ఉన్న నిజామాబాద్ రెడ్ క్రాస్ సొసైటిలో కేవలం 1552 మంది మాత్రమే ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ మేనేజింగ్ కమిటీ ఎన్నిక కు పెద్ద ఎత్తున ప్రచారం జరిగిన ఓటు వేసేందుకు మాత్రం సభ్యులు ఆసక్తి చూపలేదు. హోరా హోరిగా జరిగిన ఎన్నికల్లో రెండు ప్యానల్ నుంచి 29 మంది బరిలో ఉండగా జోరుగా ప్రచారం జరిగిన ఓటర్లను పోలింగ్ కేంద్రానికి రప్పించడంలో పోటీ దారులు విఫలమయ్యారు. కొత్తగా నమోదు చేసుకున్న వారు కూడా ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఆసక్తి చూపలేదు అని తెలిసింది. రాష్ట్రంలో 19 జిల్లాలలో కార్యవర్గాలు ఎకగ్రీవం కాగా కేవలం 8 జిల్లాలో మాత్రమే బ్యాలేట్ పద్ధతిన కార్యవర్గం ఎన్నుకుంటున్నారు. అందులో నిజామాబాద్ జిల్లా ఉండటంతో ఆసక్తి కరంగా మారింది. ఎప్పుడు రెడ్ క్రాస్ సొసైటీ అంటే కేవలం పదవులు పంచుకుని ఏకగ్రీవాలు చేయడం అనే సాంప్రదాయానికి జెన్ జి యువత దెబ్బకొట్టింది. యూనానిమస్ కు ససేమీరా అని బరిలో నిలిచారు. ఉదయం నుంచి జరిగిన పోలింగ్ ప్రశాంతంగా జరిగింద ని ఎన్నికల అధికారి, డి సి ఓ శ్రీనివాస్ తెలిపారు. షెడ్యూల్ ప్రకారం కౌంటింగ్ ప్రారంభించామని రాత్రి వరకు ఫలితాలు ప్రకటిస్తామని అన్నారు.



**ఎంటీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా..**

**గోదావరిఖని, జనంసాక్షి :**
రామగుండం పోలీస్ కమిషనరేట్ ప్రధాన కార్యాలయం లోని ఎంటీవో (మోటార్ ట్రాన్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్) కార్యాలయాన్ని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంటీవో కార్యాలయ పరిసరాలను పరిశీలించిన పోలీస్ కమిషనర్, పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సిబ్బందికి సూచించారు. కార్యాలయ ఆవరణ,పోలీసు వాహనాల పార్కింగ్ ప్రాంతం,సిబ్బంది విశ్రాంతి బ్యారక్‌లను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా, క్రమబద్ధంగా ఉంచాలని ఆదేశించారు. విధుల్లో ఉన్న సిబ్బంది క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని, ప్రభుత్వ వాహనాల నిర్వహణ, సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. కార్యాలయ నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని, పరిశుభ్రమైన, క్రమబద్ధమైన వాతావరణం పోలీసు సేవల నాణ్యత, సామర్థ్యాన్ని మరింత మెరుగుపరుస్తుందని పోలీస్ కమిషనర్ తెలిపారు.

## నిజామాబాద్‌లో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 04 జనంసాక్షి:**



నగరంలోని 3వ పోలీస్ స్టేషన్ పరిధిలోని బొమ్మన్ నాగు ప్రాంతంలోని కృష్ణ మందిర్ బైపాస్ రోడ్డు వద్ద ఆదివారం నాడు ఒక గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. స్థానికులు అందించిన సమాచారం మేరకు పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని, మృతదేహాన్ని పరిశీలించి తదుపరి చర్యల నిమిత్తం మార్చురీకి తరలించారు. ఈ ఘటనకు సంబంధించి ఎస్సై హరిబాబు వివరాలు వెల్లడిస్తూ, మృతుని వయసు సుమారు 30 నుండి 35 ఏళ్ల మధ్య ఉంటుందని తెలిపారు. అలాగే మృతుడి కుడి చేతికి ఇటీవలే శస్త్రచికిత్స జరిగినట్లు మరియు చేయి తొలగించిన ఆనవాళ్లు ఉన్నట్లు పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు.

## నిజామాబాద్ జిల్లా మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గం నియామకం

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 04 జనంసాక్షి:**

నిజామాబాద్ జిల్లా మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని నియమించినట్లు సంఘం జిల్లా అధ్యక్షులు ధర్మపురి సంజయ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్నూరు కాపు సంఘం సమావేశంలో సంఘం అభివృద్ధి, సభ్యుల సంక్షేమం, సామాజిక సేవా కార్యక్రమాలపై చర్చించి పలువురిని వివిధ బాధ్యతల్లో నియమించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులుగా సుగంధం మురళి, సుగంధం సతీష్, అంగిరేకుల సాయిలు, సోమినేని రాజేందర్, బంటు సత్యజిత్, బంటు ప్రవీణ్ కుమార్, ముచ్కూర్ నవీన్ కుమార్, నాయకవాడ్ జగన్నాథ్, మల్కాయ్ సుదర్శన్, పెద్దగంటి రవీంద్ర స్వామి తదితరులను నియమించినట్లు సంఘం ప్రతినిధులు తెలిపారు. మహిళా విభాగంలో లావణ్య, సునీత, చంద్రకళలకు బాధ్యతలు అప్పగించారు. యువజన విభాగంలో సుధాం హరీష్, ఈర్ల శ్రీధర్, కౌడపు రణధీర్, ఉల్లెంగ నాగరాజ్ తదితరులను నియమించినట్లు తెలిపారు. మున్నూరు కాపు సంఘం బలోపేతానికి, సభ్యుల సంక్షేమానికి, సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణకు నూతన కార్యవర్గం కృషి చేయాలని సంఘం జిల్లా అధ్యక్షులు ధర్మపురి సంజయ్ ఆకాంక్షించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సభ్యులను పలువురు అభినందించారు. తమ పై నమ్మకంతో బాధ్యతలను అప్పగించిన జిల్లా అధ్యక్షుడు ధర్మపురి సంజయ్, సంఘ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## ఇందూరులో ఘనంగా 'సేవా సంకల్ప అభియాన్'

### రోడ్డు భద్రతపై ఓబీసీ మోర్చా అవగాహన కార్యక్రమం

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 04 జనం సాక్షి:**



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజాప్రతినిధిగా 25 సంవత్సరాల సుదీర్ఘ ప్రజా సేవను పూర్తి చేసుకున్న సందర్భంగా.. బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గంధమల్ల ఆనంద్ గౌడ్ పిలుపు మేరకు ఇందూరులో 'సేవా సంకల్ప అభియాన్' కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బీజేపీ ఓబీసీ మోర్చా ఇందూరు జిల్లా అధ్యక్షుడు బొబ్బిలి వేణుగోపాల్ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా కోర్టు చౌరస్తా వద్ద వాహనదారులకు రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ప్రభారీ సాయి కిరణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రజా సేవలో మోదీ దశాబ్దాల ప్రస్థానం దేశ ప్రజలకు స్ఫూర్తిదాయకమని, సామాజిక సేవతో పాటు ప్రజల ప్రాణాలను కాపాడేలా ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు స్వామి యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి దుద్దోళ్ల గిరి బాబు, జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు ప్రకాష్, అలాగే ఓబీసీ మోర్చా పదాధికారులు నరేష్ గౌడ్, మరెడ్డి సురేష్, సతీష్, ఆమందు కృష్ణ, రాజ్ కుమార్, సాయి, శేఖర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## వన్యప్రాణి సంరక్షణ వారోత్సవాల సందర్భంగా బైక్ ర్యాలీ

**ఇందల్వాయి జనంసాక్షి:**

వన్యప్రాణి సంరక్షణ వారోత్సవాల సందర్భంగా ఈరోజు ఉదయం 10:00 గంటలకు ఇందల్వాయి అటవీ శాఖ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఇందల్వాయి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీ రవి మోహన్ బట్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీలో రేంజ్ సిబ్బంది మరియు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన కల్పించారు. వన్యప్రాణులను వేటాడడం, హింసించడం మరియు అక్రమంగా వేటాడటం వంటి చర్యలకు పాల్పడకుండా ప్రజలు సహకరించాలని కోరారు. అడవులు, వన్యప్రాణులను రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అధికారులు వివరించారు. వన్యప్రాణుల సంరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఇందల్వాయి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీ రవి మోహన్ బట్ గారు విజ్ఞప్తి చేశారు.

## జంతు సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి మాజీ ఎమ్మెల్యే

**పెద్ద కొడప్గల్ అక్టోబర్ 04 (జనంసాక్షి):**

ప్రజలందరూ జంతు సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని జుక్కల్ నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు సౌధాగర్ గంగారం తెలిపారు. ఆదివారం ప్రపంచ జంతు దినోత్సవం సందర్భంగా గోశాలలో గోవులను పూజించి సేవ చేసుకున్నారు. జంతువుల పట్ల ప్రతి ఒక్కరూ ప్రేమ, దయతో వ్యవహరించాలని సూచించారు. జాతి, మతంతో సంబంధం లేకుండా అందరూ కలిసి జంతువుల రక్షణ కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి రోజు గో సేవ చేసుకోవాలని సూచించారు.



## సహారా బాధితుల సమస్యల పరిష్కారానికి సమష్టి పోరాటం

### కామారెడ్డి సహారా బాధితుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక..

**కామారెడ్డి, జిల్లా ప్రతినిధి అక్టోబర్ 4 (జనంసాక్షి)**




సహారా సంస్థలో పెట్టుబడులు పెట్టి ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులకు న్యాయం జరిగేలా, వారి సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు సమష్టిగా పోరాటం చేయాలని తెలంగాణ సహారా బాధితుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వడ్ల బాలయ్య పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా ఆదివారం కామారెడ్డి పట్టణంలోని గాంధీనగర్ ఆర్య వైశ్య భవనంలో తెలంగాణ సహారా బాధితుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వడ్ల బాలయ్య, రాష్ట్ర ముఖ్య సలహాదారు వేలుపుల బాలరాజు ఆధ్వర్యంలో కామారెడ్డి సహారా బాధితుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

**నూతన కార్యవర్గం వివరాలు ఇలా ఉన్నాయి:**

సంఘం అధ్యక్షుడిగా తృప్తి అనిల్, ప్రధాన కార్యదర్శిగా వెన్ను పూర్ణచందర్, కోశాధికారిగా అంకం బాలరాజ్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ఈ. అశోక్, చింతల రాజేష్, వంగల తులసిదాస్, మహిళా అధ్యక్షురాలిగా విజయ, సహాయ కార్యదర్శులుగా ఎం. సత్యనారాయణ, మాధవ రెడ్డి, పబ్బ కిరణ్, రాజలింగం, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఏ. అశోక్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా కొండ భూమయ్య, సిద్దా గౌడ్ ఎంపికయ్యారు.

పెట్టుబడుల రికవరీ కోసం ఉద్యమాన్ని ఉధృతం చేయాలి: వడ్ల బాలయ్య

ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు వడ్ల బాలయ్య మాట్లాడుతూ సహారా కోఆపరేటివ్ సంస్థలో పెట్టుబడులు చిక్కుకుపోయిన ఖాతాదారులు, కార్యకర్తలు తమ సొమ్మును తిరిగి పొందేందుకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. దేశవ్యాప్తంగా కోట్లాది మంది ఖాతాదారులు, లక్షలాది మంది కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. బాధితులకు న్యాయం జరిగే, వారి పెట్టుబడులు తిరిగి అందే వరకు పోరాటాన్ని కొనసాగించాలని సూచించారు.

సహారా ఆస్తులను జప్తు చేసి బాధితులకు న్యాయం చేయాలి: వేలుపుల బాలరాజు

సంఘం రాష్ట్ర ముఖ్య సలహాదారు వేలుపుల బాలరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సహారా సంస్థకు సంబంధించిన ఆస్తులను చట్టప్రకారం జప్తు చేసి, బాధిత ఖాతాదారులకు వారి పెట్టుబడులను సత్వరమే తిరిగి చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే సహారా కేసులకు సంబంధించిన సుప్రీంకోర్టు విచారణ ప్రక్రియను వేగవంతం చేసి, బాధితులకు న్యాయం జరిగేలా తగిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

## కవితక్క పోరాటాల స్ఫూర్తి తో నే పార్టీ లోకి చేరికలు

### సదాశివనగర్ మండల అధ్యక్షుడు సాయిగౌడ్

**సదాశివనగర్ అక్టోబర్ 4 (జనంసాక్షి)**



కవితక్క పోరాటాల స్ఫూర్తి తో నే టిఆర్ఎస్ పార్టీ లోకి చేరికలు జరుగుతున్నాయని సదాశివనగర్ టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సాయిగౌడ్ అన్నారు. ఆదివారం అడ్లూర్ ఎల్లారెడ్డి కి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు కుమ్మరి శ్రవణ్, అఫ్రోజ్, సమీర్, నగేష్ లు మండల టి ఆర్ ఎస్ అధ్యక్షుడు సాయిగౌడ్ ఆధ్వర్యంలో టి ఆర్ ఎస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీ లోకి అయన ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచజన్య పథకాలే టిఆర్ఎస్ పార్టీకి పరమావధి అన్నారు. ఉచిత విద్య, ఉచిత వైద్యం కు ఆకర్షితులై యువకులు టిఆర్ఎస్ లోకి వస్తున్నారన్నారు.

## ఆటో బోల్తా ఒకరు మృతి పలువురికి తీవ్ర గాయాలు

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 04 జనం సాక్షి:**



నిజామాబాద్ జిల్లాడిచ్‌పల్లి మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని నడిపల్లి గ్రామ సమీపంలో జాతీయ రహదారి 47పై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది డిచ్పల్లి నుండి నిజాంబాద్ వెళ్తున్న ప్యాసింజర్ ఆటో. ఆదివారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు.ప్రమాదం లో ప్రయాణికులతో వెళ్తున్న ఆటో అదుపుతప్పి బోల్తా పడింది.ప్రమాదం లో . నడపల్లి తండా కు చెందిన బట్టు అంజి (28 )సంవత్సరాలు అక్కడ అక్కడే. మృతిచెందగా ఆయనతోపాటు తల్లి శోభ తీవ్ర గాయాలు పాలైనట్లు పోలీసులు తెలిపారు. తల్లితోపాటు అంజి ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం ఆసుపత్రి వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. మృతుడికి భార్య స్వాతి ఎనిమిది నెలల పాప ఉన్నారు.వీరితోపాటు పలువురి గాయాలు అయ్యాయి వారిని చికిత్స నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. శవాన్ని పోస్టుమార్టర్ నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించారు. అంజి మృతితో నడిపల్లి తండా. విషాద లో బంధువులు తాండవాసులు కుటుంబ సభ్యులు. శోక సముద్రంలో మునిగి పోయారు డిచ్పల్లి ఎస్సై ఆరిఫ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ట్రస్మా ఆధ్వర్యంలో ఘనంగా ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారం

## 156 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు ప్రదానం

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 4 జనం సాక్షి:**
ట్రస్మా నిజామాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నగరంలోని బైపాస్ ప్రాంతంలో గల పైడి కన్వెన్షన్ హాల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు, ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార ప్రదానోత్సవం–2025–26 కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ అడిషనల్ డీజీపీ, సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వి.వి. లక్ష్మీనారాయణ, నేషనల్ ఇండిపెండెంట్ స్కూల్స్ అలయన్స్ (ఎన్ఐఎస్ఏ) ఉపాధ్యక్షులు (అడ్వకేసీ) డాక్టర్ జె.ఎస్. పరంజ్యోతి, ట్రస్మా రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వై. శేఖర్ రావు, రాష్ట్ర అధ్యక్షుడు ఎస్. యాదగిరి, నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి పి. అశోక్ హాజరయ్యారు. ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.
ఈ సందర్భంగా ముఖ్య అతిథి వి.వి. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి సమాజ నిర్మాణంలో అత్యంత కీలకమైనదని, విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాలనే కాకుండా జీవితానికి అవసరమైన విలువలు, క్రమశిక్షణ, నైతికతను కూడా బోధించాలని పేర్కొన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యా బోధనలో నూతన పద్ధతులను అవలంబిస్తూ విద్యార్థులను ఉన్నత లక్ష్యాల వైపు నడిపించాలని అన్నారు. ఎన్ఐఎస్ఏ ఉపాధ్యక్షులు (అడ్వకేసీ) డాక్టర్ జె.ఎస్. పరంజ్యోతి మాట్లాడుతూ ఉపాధ్యాయుల పనితీరును ప్రశంసించారు. ఉపాధ్యాయులు తమ విధులను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన మెలకువలు, బోధనా పద్ధతులు, విద్యార్థులతో వ్యవహరించాల్సిన తీరు గురించి వివరించారు. ఉపాధ్యాయులు నిరంతరం నూతన విషయాలను నేర్చుకుంటూ, తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. విద్యార్థుల సామర్థ్యాలను గుర్తించి, వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని పేర్కొన్నారు. ట్రస్మా రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వై. శేఖర్ రావు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు విద్యా రంగ అభివృద్ధికి విశేష సేవలందిస్తున్నారని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిదని, వారి సేవలను గుర్తించి గౌరవించడం ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని ఆకాంక్షించారు. జిల్లా విద్యాశాఖ అధికారి పి. అశోక్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలను పెంపొందించడంతో పాటు క్రమశిక్షణ, సామాజిక బాధ్యత, నైతిక విలువలను పెంపొందించేలా ఉపాధ్యాయులు బోధన సాగించాలని సూచించారు. విద్యా రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఉపాధ్యాయులు తమ బోధనా నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటూ ముందుకు సాగాలని పేర్కొన్నారు. అనంతరం నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయుల్లో ప్రతిభ కనబరిచి విశేష సేవలందించిన 156 మందికి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను ముఖ్య అతిథుల చేతుల మీదుగా ప్రదానం చేశారు. అవార్డు గ్రహీతలను శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఉపాధ్యాయుల సేవలను గుర్తిస్తూ నిర్వహించిన ఈ పురస్కార ప్రదానోత్సవం వారిలో మరింత ఉత్సాహాన్ని, బాధ్యతను పెంపొందించేలా సాగింది.



ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర కోశాధికారి జయసింహ గౌడ్, రాష్ట్ర సలహాదారు మోహన్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ రమేష్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ రామారావు, నిజామాబాద్ జిల్లా ట్రస్మా అధ్యక్షుడు నిత్యానందం, ప్రధాన కార్యదర్శి అరుణ్, జిల్లా కోశాధికారి మధు, నరసింహారావు, జనార్ధన్, శ్రీనివాస్, నబి తదితరులతో పాటు జిల్లా వ్యాప్తంగా వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు, ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ వేడుకలకు సుమారు 2,500 మంది హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ఇష్టానుసారంగా కరెంటు కోతలు..

## ఎండిపోతున్న పంటలు..పొరుగు గ్రామం నుంచి త్రాగునీరు

**పెద్ద కొడప్గల్ అక్టోబర్ 04 (జనంసాక్షి):**
మండలంలోని కాటేపల్లి, కాటేపల్లి తండా గ్రామాలలో ఆదివారం అర్ధరాత్రి నుంచి ఉదయం 8 గంటల వరకు విద్యుత్ సరఫరా లేకపోవడంతో రెండు గ్రామాలు అంధకారంలోకి వెళ్లిపోయాయి. తాగడానికి నీళ్లు లేకపోవడంతో తండా వాసులు పిట్లం మండలంలోని అల్లాపూర్ గ్రామం నుంచి నీటిని వాహనాలపై తెచ్చుకున్నారు. గత కొన్ని నెలలుగా విద్యుత్ కోతలు విధిస్తున్నారని శుక్రవారం సబ్ స్టేషన్ ముట్టడించిన అధికారుల్లో మార్పు లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 12 గంటలు ఇవ్వాల్సిన కరెంటు సరఫరా కేవలం రెండు నుంచి మూడు గంటలు మాత్రమే ఇవ్వడంతో పంటలు ఎండిపోతున్నాయని, తక్కువ ఓల్టేజ్ కలిగిన విద్యుత్తును ఇవ్వడంతో మోటార్లు కాలిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎకరానికి వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టామని, పొట్టకు వచ్చే దశలో విద్యుత్ కోతలు విధించడంతో పెట్టుబడి కూడా నష్టపోతున్నామని రైతులు తమ గోడును వెల్లబోసుకుంటున్నారు. ఇకనైనా విద్యుత్ శాఖ అధికారులు తమ తీరును మార్చుకొని 12 గంటల విద్యుత్తును కచ్చితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు జిల్లా ఆవోపా ఆధ్వర్యంలో సన్మానం

**జగిత్యాల బ్యూరో సెప్టెంబర్ 4(జనంసాక్షి)**
జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఆవోపా) అధ్యక్షుడు రాజేశుని శ్రీనివాస్ మా?ట్లాడుతూ రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు (2026) అందుకున్న ఆర్యవైశ్య ఉపాధ్యాయులను మరియు ధర్మపురి అవోపా ప్రతినిధులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కూరగాయల చంద్రశేఖర్, గంప విద్యాదేవి, దొంతుల శ్రీధర్, నాగమల్ల శ్రీత, మరియు ధర్మపురి ఆవోపా ప్రతినిధులు జక్కు రవీందర్, శ్రీరంగ శ్రీనివాస్, జొన్నల వీరేశం, అక్కనపెల్లి శ్రీనివాస్, జగిత్యాల జిల్లా ఆవోపా ప్రతినిధులు పెద్ది ఆనందం, రాజేశుని ఈశ్వరయ్య, పాత శ్రీనివాస్, ఎలాగందుల సుధాకర్, నూనె కుమార్, రాజేశుని జీవన్, దొంతుల నాగభూషణం భాశెట్టి హనూజ్, భాశెట్టి హరీష్, రాజేశుని శ్రవణ్ కుమార్, వుటూరి మహేష్ మరియు దొంతుల వనజ గారలు పాల్గొన్నారు. ఉపాధ్యాయుల సేవలను గుర్తించి ప్రోత్సహించడం ఆవోపా లక్ష్యాల్లో ఒకటని తెలిపారు. అవార్డు గ్రహీతలకు అభినందనలు తెలియజేసి, వారి సేవలు మరెందరికో స్ఫూర్తిదాయకంగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ఆవోపా కార్యవర్గం కృతజ్ఞతలు తెలిపింది.



# వీణవంక లో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

## 2009 -2010 పదవ తరగతి పూర్వ విద్యార్థులు

**వీణవంక అక్టోబర్ 4(జనంసాక్షి)**
వీణవంక మండలంలోని వీణవంక మండల కేంద్రంలోని లక్ష్మీ గణపతి స్థానిక ఫంక్షన్ హాల్ లో ఆదివారం పదవ తరగతి 2009–2010 సంవత్సర బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులకు మేము చెప్పిన చదువులతో ఇంతమంది ప్రయోజకులు అయినారు అంటే మాకు చెప్పుకోవడానికి కూడా గర్వంగానే ఉంటుందని మేము చెప్పిన చదువును విద్యార్థులు శ్రద్ధగా విని చదివి ఇంత మంచి ప్రయోజకులు తోపాటు మంచి మంచి స్థాయిలో ఉంటే ఉపాధ్యాయులకు ఆనందంగా ఉంటుందని వారన్నారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ..అప్పటి నాణ్యమైన చదువులు అప్పటి చదువు చెప్పిన గురువులు చెప్పిన బోధన వల్లే మేము ఈ స్థాయికి రావడం జరిగింది అన్నారు. చదువుకునే రోజులలో పాఠశాలల్లో బాల్యంలో చేసిన చిలిపి పనులను అప్పటి పాఠశాలలను గుర్తు చేసుకుంటూ అన్ని సంవత్సరాల తర్వాత కలుసుకోవడం ఆనందంగా ఉన్నదని మళ్లీ ఇటువంటి జ్ఞాపకాలు చిరస్థాయి నిల్చుకోవాలని మనం ఎక్కడ ఉన్న ఇటువంటి ఆత్మీయత చూపించుకోవాలని వారు అన్నారు. పూర్వ విద్యార్థిని విద్యార్థులు సుమారు16 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులందరు పదవ తరగతి చదువుకున్న పాఠశాల విద్యార్థులు ఒకే చోట అందరూ కలుసుకొని ఆలనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. కుటుంబ సమేతంగా కార్యక్రమానికి హాజరై కష్టసుఖాలను సభాముకంగా పంచుకొని ఆటలు ఆడి పాటలు పాడి సందడి చేశారు. విద్యా బుద్ధులు నేర్పిన గురువులకు పూల మాళలువేసి శాలువలు కప్పి మెమొంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పదవ తరగతి పూర్వ విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సంస్థాగత మంత్రి మధుకర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కందుల సంధ్యారాణి..

**గోదావరిఖని, జనంసాక్షి:**
తెలంగాణ రాష్ట్ర సంస్థాగత మంత్రి మధుకర్ ను బీజేపీ రామగుండం నియోజకవర్గ ఇన్‌చార్జ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీ సంస్థాగత అంశాలు, రామగుండం నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలు, కార్యకర్తల సమన్వయం తదితర విషయాలపై మధుకర్ తో సంధ్యారాణి చర్చించారు.
పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడం, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యలపై నిరంతరం కార్యక్రమాలు నిర్వహించడం వంటి అంశాలపై ఈ భేటీలో చర్చ జరిగినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మధుకర్ ని సాదరంగా కలిసి పుష్పగుచ్ఛంతో మర్యాదపూర్వకంగా అభినందనలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం, కందుల పోషం, జనగామ మండలం అధ్యక్షులు గుండెబోయిన భూమయ్య, మాదాసు వినయ్, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.



# ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన జడ్.పి.హెచ్.ఎస్ గన్నేరువరం విద్యార్థులు

**గన్నేరువరం, అక్టోబర్ 04 (జనంసాక్షి):**
కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో జరిగిన ఎస్.జి.ఎఫ్ జిల్లా స్థాయి



కరాటే పోటీలలో జడ్.పి.హెచ్.ఎస్ గన్నేరువరం పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. వివిధ విభాగాలలో విజయం సాధించి ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. 22 కేజీల విభాగంలో కె. ధనలక్ష్మి ద్వితీయ స్థానం, 24 కేజీల విభాగంలో పి.సరస్వతి ద్వితీయ స్థానం, 30 కేజీల విభాగంలో ఎస్. సాయిప్రియ ప్రథమ స్థానం, 32 కేజీల విభాగంలో డి. లాస్య ద్వితీయ స్థానంలో నిలిచి పాఠశాలకు పేరు తెచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన కరాటే మాస్టర్ భిక్షపతి, ఫిజికల్ డైరెక్టర్ వి. ప్రవీణ లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. రామయ్య, ఉపాధ్యాయ బృందం అభినందించారు. విద్యార్థుల విజయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఉమ్మడి జిల్లా స్థాయిలో కూడా విజయం సాధించాలని ఆకాంక్షించారు.

# రేకొండ గ్రామంలోని ఘర్షణ

## బీరు సీసాతో దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు



**చిగురుమామిడి అక్టోబర్ 04(జనంసాక్షి):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల పరిధిలోని రేకొండ గ్రామంలో శనివారం రోజున ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణలో ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడినట్లు చిగురుమామిడి ఎస్సై జగదీశ్వర్ తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం రేకొండ గ్రామానికి చెందిన దాసరి సాగర్ రెడ్డి అనే వ్యక్తిపై అదే గ్రామానికి చెందిన పంకేర్ల రాజు అనే వ్యక్తి బీరు సీసాతో దాడికి తెగబడ్డాడు. ఈ దాడిలో దాసరి సాగర్ రెడ్డి తలకు తీవ్ర గాయమై,అధిక రక్తస్రావం జరిగింది. బాధితుడి పరిస్థితి విషమంగా ఉండడంతో వెంటనే చికిత్స నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ప్రస్తుతం ఆయన అక్కడ చికిత్స పొందుతున్నారు. ఘటనపై గాయపడిన బాధితుడు దాసరి సాగర్ రెడ్డి ఇచ్చిన రాతపూర్వక ఫిర్యాదు మేరకు నిందితుడు పంకేర్ల రాజుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై జగదీశ్వర్ పేర్కొన్నారు.ఈ ఘర్షణకు గల కారణాలపై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు. ఈ ఘర్షణ రేగొండ గ్రామంలోని ఓ బెల్ట్ షాపులో రాత్రి 8గంటల ప్రాంతంలో జరిగినట్టు తెలుస్తుంది.

# అండర్ 19 వాలీబాల్ క్రీడల సెలక్షన్

## ఇంటర్ విద్యా అధికారి వెల్లడి



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 04 జనంసాక్షి:** ఉమ్మడి నిజామాబాద్ జిల్లా లోనీ నిజామాబాద్, కామారెడ్డి అండర్ 19 బాల, బాలికల వాలీబాల్ క్రీడలు సెలక్షన్స్ నిర్వహిస్తున్నట్టు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నోడల్ అధికారి తిరుమలపూడి రవికుమార్, కార్యదర్శి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 6వ తేదీ మంగళవారం రోజున బాలికలకు జక్రాన్ పల్లీ మండలం కలిగోట్ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో, బాలురకు కామారెడ్డి లోని గిరిజన సంక్షేమ పాఠశాలలో నిర్వహిస్తునట్లు తెలిపారు.క్రీడాకారులు ఇంటర్మీడియట్ రెగ్యులర్ ప్రథమ మరియు ద్వితీయ తరగతి చదువుతూ, 01-01-2008 తేదీ తర్వాత పుట్టిన వారు మాత్రమే అర్హులనీ వారు తెలిపారు. 6వ తేదీన మధ్యాహ్నం 2 గంటల వరకు క్రీడాకారులంతా వారు చదివే కళాశాల నుండి బోనోఫైడ్, ఆధార్ ధ్రువపత్రాలతో బాలికలు కలిగోట్ పాఠశాలలో, బాలురు కామారెడ్డిలో గిరిజన సంక్షేమ పాఠశాల లో రిపోర్టు చేయాలని తెలిపారు.ఇతర వివరాల కోసం బాలురు కామారెడ్డిలో సత్యనారాయణ సెల్ నెంబర్ 9440572314 ను,బాలికలు కలిగోట్ లోని యాదగిరి సెల్ నెంబర్ 9490294414 లో సంప్రదించాలని వారు తెలిపారు.



# టీ కే రమేష్ కు మాజీ ఐపీఎస్ ఘన నివాళి

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 04(జనంసాక్షి) :** గుండెపోటుతో మృతి చెందిన టీవీ9 సిటీ కేబుల్ రిపోర్టర్ తొర్రి కొండ రమేష్ దశదిన కర్మ కార్యక్రమం ఆదివారం నిర్వహించగా మాజీ ఐపీఎస్ ఉప్పు తిరుపతి, రమేష్ స్వగృహములో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రమేష్ చేసిన సేవలను కొనియాడారు.ఆయన వెంట,తాళ్లపల్లి మనోజ్ గౌడ్,సింగిల్విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్,క్యాదాసి చంద్రమౌళి,కన్నె చంద్రయ్య,అనుమాల బాబురావు, తదితరులున్నారు.



# కరీంనగర్ వన్ డిపో గౌరవ అధ్యక్షులుగా

# వైద్యుల అంజన్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నిక

## టు డిపో గౌరవ అధ్యక్షులుగా రాచకొండ చక్రధర్ రావు ఏకగ్రీవ నియామకం

**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 04 (జనంసాక్షి) :** కరీంనగర్ వన్ డిపో గౌరవ అధ్యక్షులుగా వైద్యుల అంజన్ కుమార్, టు డిపో గౌరవ అధ్యక్షులుగా రాచకొండ చక్రధర్ రావు గార్లను కాంగ్రెస్ అనుబంధ సంస్థలైన ఐ.ఎన్.టి యు సి, ఎస్.డబ్ల్యూ.యు, టి.డబ్ల్యూ.యు, ఎస్.డబ్ల్యూ. ఎఫ్, యూనియన్ నాయకులు అందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అంజన్ కుమార్, రాచకొండ చక్రధర్ రావు మాట్లాడుతూ... అక్టోబర్ 9న జరిగే ఆర్టీసీ గుర్తింపు ఎన్నికల్లో కాంగ్రెస్ అనుబంద సంస్థ నుండి పోటీ చేసే అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి బహుమతిగా ఇవ్వాలని అన్నారు. కార్మికులకు ఎలాంటి సమస్యలు వచ్చిన తమ దృష్టికి తీసుకువస్తే మంత్రి తో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఈ సమావేశంలో నాయకులు టి.ఆర్.రెడ్డి, రాజు, ఐ.ఎన్.టి యు.సి, ఎస్.డబ్ల్యూ.యు, టి. డబ్ల్యూ.యు, ఎస్.డబ్ల్యూ.ఎఫ్, కి చెందిన నాయకులు, వన్, టూ, డిపోలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

# 12 వ వార్డులో వెలగని వీధి దీపాలు



**రాయికల్ అక్టోబర్ జనం సాక్షి:** రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలోని 12వ వార్డులో స్థానిక ప్రజల కష్టాలు మరింత పెరిగాయి. మూడు రోజులు గా వీధి లైట్లు రాకపోయినా పట్టించుకున్న నాథుడే లేరని కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు. 12వ వార్డు లో వీధి దీపాలు వెలగక దాదాపు మూడు రోజులు గడుస్తున్నా గ్రామ సర్పంచ్ అటు వైపు కన్నెత్తి చూసిన దాఖలాలు లేవు. వార్డులో వీధి దీపాల సమస్య ఉందని పలుమార్లు గ్రామ సర్పంచ్ కి విన్నవించినా పట్టించుకోవడం లేదని, వార్డు ప్రజలు వాపోతున్నారు.రాత్రి సమయంలో బయటకు వెళ్లాలంటే ప్రజలు భయపడుతున్నారు.రోడ్లపైకి రాత్రి సమయంలో పాములు వస్తున్నాయని స్థానిక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ అధికారులు దృష్టి సారించి వీధి దీపాల సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు.



# గురుకుల విద్యాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్సీ

## - గురుకుల సమస్యలపై ఆరా - మౌలిక వసతులు మెరుగుపరచాలని డిమాండ్

**పెద్దపల్లి,అక్టోబర్ 04(జనంసాక్షి) :** గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలని ఎమ్మెల్సీ, బీజేఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మల్క కొమురయ్య డిమాండ్ చేశారు. ఆదివారం పెద్దపల్లిలోని మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ సంక్షేమ గురుకుల పాఠశాలను ఆయన సందర్శించి క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్యాబోధన, పాఠ్యపుస్తకాలు, భోజన నాణ్యత, తాగునీటి వసతి, వసతి గదులు, పారిశుధ్య నిర్వహణతో పాటు ఇతర మౌలిక వసతులపై ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కొమురయ్య మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్య అందించడం ప్రభుత్వ కనీస బాధ్యత అన్నారు. గురుకులాలను మరింత బలోపేతం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణంతో పాటు నాణ్యమైన భోజనం, తాగునీరు, వసతి, పారిశుధ్యం వంటి సౌకర్యాలు అందేలా చూడాల్సిన అవసరం ఉందన్నారు.



# బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర

# అధికార ప్రతినిధి గుగులోతు తిరుపతి నాయక్

**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 4 (జనంసాక్షి) :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన గుగులోతు తిరుపతి నాయక్ నియమితులయ్యారు. ఈ మేరకు బిజెపి రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు నేనావత్ రవి నాయక్ నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా తిరుపతి నాయక్ మాట్లాడుతూ... తన నియామకానికి ఎంతగానో సహకరించి, ఆశీస్సులు అందించిన కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు సూచనల మేరకు, తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన బిజెపి రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు నేనావత్ రవి నాయక్ కి , సహకరించిన బిజెపి నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. గిరిజనుల సంక్షేమమే ధ్యేయంగా, గిరిజన తండాలు గూడేలు ఎదుర్కొంటున్న సమస్యలపై, బిజెపి ఎస్టి మోర్చా బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం గిరిజనుల అభ్యున్నతి కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తానని చెప్పారు. భారతీయ జనతా పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు శ్రమిస్తూ, పార్టీ అప్పగించిన బాధ్యతలను సర్ధకతతో నిర్వహిస్తానని పునరుద్ఘాటించారు.

# టీకే రమేష్ కు నివాళులు

# అర్పించిన ఐల రమేష్

**సుల్తానాబాద్,అక్టోబర్ 04(జనంసాక్షి) :** కీర్తిశేషులు సిటీ కేబుల్ టీవీ9 రిపోర్టర్ టీ కే రమేష్ దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై మాజీ జిల్లా పరిషత్ సభ్యులు ఐల రమేష్, మాజీ ఎంపీటీసీ సభ్యులు పల్ల సురేష్,అశోక్ రావు తదితరులు రమేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ జిల్లా పరిషత్ సభ్యులు ఐల రమేష్ మాజీ ఎంపీటీసీ సభ్యులు పల్ల సురేష్ మాట్లాడుతూ, రమేష్ పత్రికా రంగంలో చేసిన సేవలు మరువలేని అని కొనియాడారు. సమాజంలో జరుగుతున్న ప్రతి కార్యక్రమానికి హాజరై తాను ఆదర్శంగా నిలిచారని స్పష్టం చేశారు. రమేష్ గుండెపోటుతో మృతి చెందడం పత్రిక రంగానికి ఎంతో నష్టం వాటిల్లిందని,అది పూడ్చలేమని తెలిపారు. రమేష్ ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబానికి అండగా ఉంటామని వారు స్పష్టం చేశారు. వారి వెంట సీనియర్ జర్నలిస్ట్ టీ కే శ్రీనివాస్, కుటుంబ సభ్యులు ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ నేతలు అమీరిశెట్టి రాజలింగం, పన్నాల రామన్న, పన్నాల తిరుపతి, రమేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి వారి సేవలను కొనియాడారు. రమేష్ కుటుంబానికి తమ సహాయ సహకారాలు ఎప్పటికీ ఉంటాయని స్పష్టం చేశారు.





# ఎక్లాస్‌పూర్‌లో బెల్ట్ షాపులపై మంథని పోలీసుల దాడులు

**మంథని, అక్టోబర్ 04, (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లామంథని మండలం ఎక్లాస్‌పూర్ గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులపై మంథని పోలీసులు ఆదివారం మెరుపు దాడులు నిర్వహించారు. గ్రామపంచాయతీ పాలకవర్గం ఏకగ్రీవంగా తీర్మానం చేసి బెల్ట్ షాపులను మూసివేయాలని హెచ్చరించినప్పటికీ, కొందరు వ్యాపారులు యథావిధిగా మద్యం విక్రయాలు కొనసాగిస్తుండటంతో గ్రామస్తులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన మంథని పోలీసులు గ్రామంలోని పలు ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎక్లాస్‌పూర్ నుండి శాస్త్రులపల్లె వెళ్లే దారిలో ఒక వ్యక్తి అక్రమంగా బెల్ట్ షాపు నిర్వహిస్తూ మద్యం విక్రయిస్తున్నట్లు గుర్తించారు. అదేవిధంగా ఎక్లాస్‌పూర్ శివారులోని నెల్లిపల్లి ప్రాంతంలో మరొక వ్యక్తి ఇంట్లోనే మద్యం నిల్వ ఉంచి విక్రయిస్తున్నట్లు తేలింది. ఈ రెండు చోట్ల పోలీసులు దాడులు నిర్వహించి కాటన్ల కొద్దీ వివిధ బ్రాండ్ల మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న మద్యాన్ని మంథని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వ్యక్తులను వెంటనే పోలీస్ స్టేషన్‌కు వచ్చి వివరణ ఇవ్వాలని పోలీసులు ఆదేశించారు. వారిపై ఎక్సైజ్ చట్టం ప్రకారం కేసులు నమోదు చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. గ్రామంలో బెల్ట్ షాపుల బెడద తీవ్రంగా ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని నెలలుగా గ్రామంలోని ప్రధాన కూడళ్లు, ఇళ్లల్లోనే బెల్ట్ షాపులు వెలిశాయని, దీనివల్ల యువత మద్యానికి బానిసలవుతున్నారని ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో గ్రామ సర్పంచ్, పాలకవర్గ సభ్యులు గత నెలలోనే గ్రామపంచాయతీ సమావేశం ఏర్పాటు చేసి గ్రామంలో ఎలాంటి బెల్ట్ షాపులు నిర్వహించరాదని ఏకగ్రీవ తీర్మానం చేశారు. అయినప్పటికీ కొందరు నిర్వాహకులు ఆ తీర్మానాన్ని పెడచెవిన పెట్టి యథావిధిగా వ్యాపారం కొనసాగించారు. పలుమార్లు సర్పంచ్, వార్డు సభ్యులు నేరుగా వెళ్లి హెచ్చరించినా వారు వినలేదని గ్రామస్తులు చెబుతున్నారు. దీంతో విసిగిపోయిన గ్రామస్తులు కొందరు మంథని పోలీసులకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు గ్రామానికి చేరుకుని దాడులు చేయడంతో బెల్ట్ షాపు నిర్వాహకులు అవాక్కయ్యారు. ఇదిలా ఉండగా, పోలీసుల కళ్లుగప్పి మరికొంతమంది బెల్ట్ షాపు యజమానులు




గ్రామంలో డోర్ డెలివరీ పేరుతో మద్యం విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫోన్ చేస్తే చాలు ఇంటికే మద్యం తెచ్చి ఇస్తున్నారని, దీనివల్ల రాత్రి వేళల్లో గ్రామంలో గొడవలు, అల్లర్లు పెరుగుతున్నాయని మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో సంపూర్ణ మద్య నిషేధం అమలు చేయాలని, అక్రమ బెల్ట్ షాపులపై నిరంతరం నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామపంచాయతీ పాలకవర్గం, గ్రామ ప్రజలు పోలీసు, ఎక్సైజ్ శాఖ అధికారులను కోరుతున్నారు. ఎక్లాస్‌పూర్‌లో పోలీసుల దాడులతో చుట్టుపక్కల గ్రామాల్లోని బెల్ట్ షాపు నిర్వాహకుల్లో వణుకు మొదలైంది.



## ఆదివారహస్వామిని దర్శించుకున్న జగిత్యాల సివిల్ సప్లై డిఎం

**కమాన్ పూర్, అక్టోబర్ 04, (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని స్వయంభు శ్రీ ఆదివారహస్వామిని జగిత్యాల సివిల్ సప్లై డిఎం అతిరామ్ కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు వరప్రసాద్ వేద మంత్రోత్సవాల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదం అందజేశారు. ఆదివారహా దేవస్థానం ఛైర్మెన్ ముస్త్యాల దామోదర్, డైరెక్టర్స్ పిల్లి రాజు, బుస శ్రీనివాస్ గౌడ్, అనవేన శ్యామల సదయ్య,చాట్ల రాయమల్లు, కొంతం శ్రీనివాస్, స్వామి వారి చిత్రపటాన్ని, తీర్థ ప్రసాదం అందజేసి, శాలువాతో సత్కరించారు.

## యాదవ మహాసభ కమాన్ పూర్ మండల అధ్యక్షులుగా కొయ్యడ సతీష్ యాదవ్



**కమాన్ పూర్, అక్టోబర్ 04, (జనంసాక్షి):**
పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షులుగా మండలంలోని రొంపికుంట గ్రామానికి చెందిన కొయ్యడ సతీష్ యాదవ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మేకల మల్లేశం యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సందవేణి రాజేందర్ యాదవ్ లు ఒక ప్రకటనలో ప్రకటించారు. అలాగే మండల ఉపాధ్యక్షులుగా అల్లి సురేష్ యాదవ్ (జూలపల్లి), మేకల శంకర్ యాదవ్ (గొల్లపల్లి), ప్రధాన కార్యదర్శిగా మానుక స్వామి యాదవ్ (కమాన్ పూర్), కార్యదర్శిగా చిగుర్ల భూమన్న యాదవ్ (గొల్లపల్లి), సంయుక్త కార్యదర్శిగా ఎంచర్ల శంకర్ యాదవ్ (గొల్లపల్లి), ఆర్గనైజింగ్ కార్యదర్శిగా డబ్బేట శ్రీనివాస్ యాదవ్ (కమాన్ పూర్), కోశాధికారిగా బాగారపు పర్వతాలు (నాగారం), సభ్యులుగా పోగుల తిరుపతి యాదవ్ లను నియమించినట్లు వెల్లడించారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి గిరిజనులకు అటవీ శాఖ సహకరించాలి

### అనుమతులు, భూ సమస్యలను మానవతా దృక్పథంతో పరిష్కరించాలి : డీవీఎంసీ సభ్యులు నరేష్ నాయక్, రమేష్ నాయక్

**గంభీరావుపేట, అక్టోబర్ 4, జనంసాక్షి:**
మండలంలోని జగదాంబ తండాలో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను డీవీఎంసీ సభ్యులు బానోత్ నరేష్ నాయక్, భూక్యా రమేష్ నాయక్ ఆదివారం కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సుమారు 18 ఏళ్లుగా అక్కడే నివసిస్తున్న అజ్మీరా రాజి భీక్య నాయక్, అజ్మీరా లావణ్య రమేష్ కుటుంబాలు ప్రస్తుతం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అటవీ శాఖ నుంచి అడ్డంకులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. తాము ఇంటి పన్ను చెల్లిస్తూ అక్కడే నివసిస్తున్నామని లబ్ధిదారులు వివరించారు. అటవీ ప్రాంతాలకు సమీపంలో నివసిస్తున్న గిరిజన కుటుంబాలకు ఇళ్ల నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యలపై అటవీ, రెవెన్యూ, పంచాయతీ శాఖలు సమన్వయంతో మానవతా దృక్పథంతో స్పందించాలని నరేష్ నాయక్ కోరారు. ఇందిరమ్మ ఇల్లు పేద కుటుంబాలకు భద్రత, ఆత్మగౌరవానికి ప్రతీక అన్నారు.



అర్హులైన గిరిజన కుటుంబాలకు సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందేలా కృషి చేస్తామని నరేష్ నాయక్, రమేష్ నాయక్ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ రమేష్ నాయక్, గిరిజన నాయకులు భాస్కర్ నాయక్, ఇస్లావత్ సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.




## చర్చి వ్యవసాయ భూమికి పట్టా అందించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుందర్ రాజ్

**బోధన్, అక్టోబర్ 4 ( జనంసాక్షి ) :**
సాలూర మండలం జాడి జమాల్ పూర్ గ్రామంలోని చర్చికి సంబంధించిన 5 ఎకరాల వ్యవసాయ భూమికి ఎలాంటి పట్టా లేకపోవడంతో నానా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. అయితే ఈ విషయాన్ని చర్చి ఫాదర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లవరపు సుందర్ రాజ్ దృష్టికి తీసుకెళ్లారు. దాంతో ఆయన వెంటనే స్పందించి చర్చి కమిటీ వారు పడుతున్న ఇబ్బందులను బోధన్ ఎమ్మెల్యే ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దాంతో రెవెన్యూ అధికారులు వెంటనే చర్చికి సంబంధించిన ఐదు ఎకరాల వ్యవసాయ భూమికి పట్టా పాస్ పుస్తకం అందించారు. ఈ విషయమై ఆదివారం చర్చి ఫాదర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల సుందర్ రాజును ఘనంగా సన్మానించారు. ఎన్నో ఏళ్ల నుండి పరిష్కారం కాని సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయినందుకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కథలాపూర్ మండల కేంద్రంలోని ప్యాక్స్ చైర్మన్ ఎన్నిక

**కథలాపూర్ అక్టోబర్ 4 (జనంసాక్షి)**
కథలాపూర్ మండల కేంద్రంలోని ఫ్యాక్స్ ఛైర్మెన్ లను నియమించడం జరిగింది. మండల కేంద్రంలోని భూషణరావుపేట చైర్మన్ గా గడ్డం స్వామి రెడ్డి, సిరికొండ చైర్మన్ మోబినుద్దీన్, గంభీర్ పూర్ చైర్మన్ అల్లూరి దేవా రెడ్డి తో పాటు డైరెక్టర్లను నియమించడం జరిగింది.నూతన చైర్మన్ లను డైరెక్టర్ లను కథలాపూర్ మండలం నాయకులు ఘనంగా సత్కరించడం జరిగింది. మరియు ఆదివారం రోజున నూతన ఫ్యాక్స్ పాలకవర్గం మరియు డైరెక్టర్లు స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ ఆది శ్రీనివాసుని కలిసి కృతజ్ఞత పూర్వకంగా శాలువా సత్కారం చేయడం జరిగింది. ఫ్యాక్స్ చైర్మన్ డైరెక్టర్లు కథలాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు తో ఎమ్మెల్యే భేటీ కావడం జరిగింది.



## మంథనిలో మానవత్వం చాటిన చిన్నారి పుట్టినరోజు వేడుక

**మంథని, అక్టోబర్ 04, (జనంసాక్షి):**



లిటిల్ చిల్డ్రన్స్ హాస్పిటల్ అధినేత, ప్రముఖ శిశు వైద్య నిపుణులు డా. నరేష్ (ఎండీ పీడియాట్రిక్) కుమార్తె చెలకలపెల్లి శిశిరా పుట్టినరోజు వేడుక మానవత్వానికి నిదర్శనంగా నిలిచింది. ఇటీవల మంథని మండలం శాస్త్రులపల్లి గ్రామానికి చెందిన స్వప్న – తిరుమలేష్ దంపతుల కుమారుడు చిన్నారి విరాట్ కు లివర్ ట్రాన్స్‌ప్లాంట్ ఆపరేషన్ జరిగింది. విషయం తెలుసుకున్న డా. నరేష్ తమ కుమార్తె పుట్టినరోజు వేడుకలను నిరాడంబరంగా జరుపుకోవాలని నిర్ణయించారు. పుట్టినరోజు వేడుకల కోసం ఖర్చు చేయాల్సిన రూ.25,000 లను చిన్నారి విరాట్ వైద్య చికిత్స నిమిత్తం అతని కుటుంబానికి అందజేశారు. పుట్టినరోజు వేడుకలు అంటే ఆర్భాటం కాదు, అవసరంలో ఉన్నవారిని ఆదుకోవడమే నిజమైన వేడుక అని డా. నరేష్ కుటుంబం చాటి చెప్పింది. ఈ సందర్భంగా డా. నరేష్ కుటుంబ సభ్యుల సేవా భావానికి, మానవతా దృక్పథానికి పలువురు ప్రశంసలు కురిపించారు. వారి ఈ చర్య సమాజంలోని ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు. చిన్నారి విరాట్ త్వరగా కోలుకోవాలని, డా. నరేష్ కుమార్తెకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అభినందించారు.

# అంతర్జాతీయ విద్యా సదస్సుకు యాదగిరి శేఖర్ రావుకు ప్రత్యేక ఆహ్వానం

## తెలంగాణ ప్రైవేట్ విద్యారంగానికి మరో అరుదైన గౌరవం



**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 04 (జనంసాక్షి) :** తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు, వ్యవస్థాపక సభ్యుడు, ప్రజ్ఞా వికాస్ రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్‌లోని వాల్మీకి, నందిని పాఠశాలల చైర్మన్ యాదగిరి శేఖర్ రావుకు అంతర్జాతీయ స్థాయి విద్యా సదస్సులో పాల్గొనడానికి ప్రత్యేక ఆహ్వానం అందింది. ఉత్తరప్రదేశ్ రాష్ట్ర రాజధాని లక్నోలో అక్టోబర్ 8 నుంచి 10 వరకు నిర్వహించనున్న ఎడ్ లీడర్షిప్ ఇంటర్నేషనల్ రౌండ్ టేబుల్ 2026 సదస్సును నిర్వాహకులు అధికారికంగా ఆహ్వానించారు. ప్రపంచవ్యాప్తంగా విద్యారంగంలో చోటుచేసుకుంటున్న మార్పులు, కృత్రిమ మేధస్సు ప్రభావం, భవిష్యత్ విద్యా విధానాల పై ఈ సదస్సులో విస్తృతంగా చర్చలు జరగనున్నాయి.
ఈ ఏడాది సదస్సు ప్రధాన అంశంగా "ఏం సమాధానం చెబుతుంది, మీ పిల్లవాడు ప్రశ్నించగలడా? ఏఐ యుగానికి అనుగుణంగా పాఠశాలల పునర్నిర్మాణం" అనే థీమ్‌ను ఎంపిక చేశారు. సదస్సులో ప్రత్యక్ష తరగతి గది ప్రదర్శనలు, ఏఐ ఆధారిత బోధనా విధానాల పై శిక్షణ కార్యక్రమాలు, విద్యా నాయకత్వ చర్చలు, అంతర్జాతీయ విద్యావేత్తలతో పరస్పర అనుభవాల మార్పిడి కార్యక్రమాలు నిర్వహించనున్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి విద్యారంగంలో విశేష సేవలు అందిస్తున్న నాయకుడిగా యాదగిరి శేఖర్ రావుకు ఈ ఆహ్వానం లభించడం రాష్ట్ర ప్రైవేట్ విద్యారంగానికి గర్వకారణమని విషయంగా విద్యా వేత్తలు, పాఠశాలల యాజమాన్యాలు పేర్కొంటున్నారు. అంతర్జాతీయ వేదికపై తెలంగాణ విద్యా రంగ ప్రతినిధిగా ఆయన పాల్గొనడం ద్వారా రాష్ట్ర విద్యా వ్యవస్థలో అమలవుతున్న ఉత్తమ విధానాలు, అనుభవాలు ప్రపంచ విద్యావేత్తలకు పరిచయం అయ్యే అవకాశం ఉందని అభిప్రాయపడుతున్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యావేత్తలు, టీఆర్ఎస్ఎంఏ నాయకులు యాదగిరి శేఖర్ రావుకు అభినందనలు తెలిపారు. తెలంగాణ ప్రైవేట్ విద్యారంగ ప్రతిష్టను అంతర్జాతీయ స్థాయిలో మరింత పెంచే అవకాశంగా ఈ సదస్సు నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# దసరా సమీపిస్తున్న వాస్తవ లాభాలు ప్రకటించకపోవడం ఆక్షేపనీయం..

## - టీబీజీకేఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి..



గోదావరిఖని, జనంసాక్షి : దసరా సమీపిస్తున్న ఇప్పటికి వాస్తవ లాభాలను ప్రకటించకపోవడం ఆక్షేపనియమని టీబీజీకేస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సింగరేణి యాజమాన్యం, ప్రభుత్వ వైఖరిని ఖండించాలని ఆయన కోరారు. సింగరేణిలో 2025-26 సంవత్సరానికి సంబంధించిన సంస్థ వాస్తవ లాభాలను వెంటనే ప్రకటించాలని, వాస్తవ లాభాలపై ప్రభుత్వం వెంటనే 36% వాటా ఉద్యోగులకు చెల్లించాలని, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలోసోమవారం సింగరేణిలోని అన్ని ఏరియాలో గనులు, డిపార్ట్మెంట్ల హెచ్వోడీలకు ఉదయం వినతి పత్రాల సమర్పించనున్నట్టు ఆయన తెలిపారు. అదేవిధంగా ఈ నెల 6న (మంగళవారం) అన్ని ఏరియాలలో జీఎం ఆఫీసుల ఆవరణలో అన్ని ఏరియాల జిఎం లకు వినతి పత్రాల సమర్పణ కార్యక్రమాలు ఉంటాయని అన్నారు. ఇప్పటికైనా వెంటనే సంస్థ వాస్తవ లాభాలు ప్రకటించి కార్మికులకు వెంటనే 36% వాటా చెల్లించాలని లేనియెడల సింగరేణి భవన్ ప్రజా భవన్ ముట్టడి కార్యక్రమం చేపడతామని మిర్యాల రాజిరెడ్డి పేర్కొన్నారు.

# సహకార సంఘాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా

**చొప్పదండి, అక్టోబర్ 4 (జనం సాక్షి):** చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సహకారంతో అర్నకొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని అభివృద్ధి పథంలో నడిపించి సహకార సంఘాన్ని ఆదర్శంగా నిలిపేందుకు కృషి చేస్తానని సహకార సంఘం చైర్మన్ ఎన్నం మనోహర్ పేర్కొన్నారు. ఆదివారం సహకార సంఘం చైర్మన్ గా ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ కార్యకర్తల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నామినేటెడ్ పదవులు సామాన్య కార్యకర్తలకు వచ్చేలా చేస్తుందని నాలాంటి సామాన్య కార్యకర్తకు సింగిల్ విండో చైర్మన్ పదవిని వచ్చేలా చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు జీవితాంతం రుణపడి ఉంటాను అని అన్నారు. చైర్మన్ తో పాటు డైరెక్టర్లు గా కేతిరెడ్డి మణిశంకర్ రెడ్డి, ఎల్లాల సంతోష్ రెడ్డి, మా ఊరపు రమణారెడ్డి, జేరిపోతుల వెంకటయ్య, వెల్మ జమునమ్మ, మానుపాటి సాయిలు ,బుస భీమయ్య ,హనుమంత రెడ్డి ,కూకుంట్ల తిరుపతి ,కుక్కల అనిత, అమరగుండ గంగయ్య, స్వామి లు డైరెక్టర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. పదవి బాధ్యతలు చేపట్టిన పాలకవర్గ సభ్యులకు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, సర్పంచులు బంధారపు అజయ్ కుమార్ గౌడ్, గన్ను శ్రీనివాస్ రెడ్డి, మామిడి రాజేశం, కౌన్సిలర్లు గుర్రం సుజిత్ రెడ్డి, రాజశేఖర్ ,సింగిల్ విండో వైస్ చైర్మన్ నిజానపురం చందు, నాయకులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, వెలుమ నాగిరెడ్డి, మునిగాల సుధాకర్, పెరుమండ్ల గంగయ్య, వడ్లూరి శ్రీనివాస్ , కొత్త గంగారెడ్డి, బద్దెనపల్లి సతీష్ ,కోమల రాజేశం, గాండ్ల లక్ష్మణ్, ఏనుగు స్వామి రెడ్డి ,ఏవన్ రెడ్డి, రాపల్లి ఐలయ్య తదితరులు సన్మానించారు.



# కాన్షీరామ్ వర్ధంతి సభను విజయవంతం చేయండి

## - బీఎస్పీ నాయకులు పిలుపు



**గన్నేరువరం, అక్టోబర్ 04 (జనంసాక్షి):** గన్నేరువరం మండల కేంద్రంలో ఆదివారం బీఎస్పీ నాయకులు ఆధ్వర్యంలో చలో వరంగల్ పోస్టర్ ని ఆవిష్కరించారు. మాన్యశ్రీ కాన్షీరామ్ 20వ వర్ధంతి సభ వరంగల్ జిల్లాలో నిర్వహించడం జరుగుతుందని, కావున గన్నేరువరం మండలం నుండి అధిక సంఖ్యలో ప్రజలు, అభిమానులు, శ్రేయోభిలాషులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు. ఈకార్యక్రమంలో మానకొండూర్ నియోజకవర్గ ఇంచార్జి కొంపెల్లి పరశరాములు, సీనియర్ నాయకులు కల్లేపెల్లి భూమయ్య, నిసాని రాజమల్లు,బుర్ర రామచంద్రం,న్యాత పోశయ్య, న్యాత ఆంజనేయులు, బుడిగె నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

**గంగాధర అక్టోబర్ 04 (జనంసాక్షి):** మండలంలోని కొండన్నపల్లి గ్రామ పరిధిలోని వరద కాలువలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైందని గంగాధర ఎస్ఐ వంశీకృష్ణ.తెలిపారు. మృతుడి వయస్సు సుమారుగా 35 నుంచి 40 సంవత్సరాలు ఉంటుందని మృతుడు నీలం రంగు షర్ట్, నలుపు రంగు లోయర్ ధరించి ఉన్నాడు. మృతుడి వివరాలు లేదా ఆచూకీ తెలిసిన వారు గంగాధర పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని కోరారు కేసు నమోదు చేసి మృతుడి వివరాలను గుర్తించే దిశగా దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# అర్జీ-2లో కంపెనీ స్థాయి హాకీ పోటీలు

## ఈ నెల 6, 7 తేదీల్లో ఏపీజే అబ్దుల్ కలాం స్టేడియంలో నిర్వహణ



**యైటింక్లైన్ కాలనీ, (జనంసాక్షి) అక్టోబర్ 4:** సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో కంపెనీ స్థాయి హాకీ టోర్నమెంట్ 2026?27 పోటీలు ఈ నెల 6, 7 తేదీల్లో రామగుండం ఏరియా-2 పరిధిలోని 8 ఇంక్లైన్ కాలనీలో గల ఏపీజే అబ్దుల్ కలాం స్టేడియంలో నిర్వహించనున్నట్లు అధికార ప్రతినిధి, డబ్ల్యూపీఎస్ అండ్ జీఏ చీఫ్ కో-ఆర్డినేటర్, హెచ్ఓడీ (పర్సనల్) ఎన్. వేణుగోపాల్ తెలిపారు. వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ పోటీలు జరగనున్నాయి. పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ టి. లక్ష్మీపతి గౌడ్ హాజరై పోటీలను ప్రారంభించనున్నారు. ఈ టోర్నమెంట్‌లో సింగరేణి సంస్థలోని అన్ని ఏరియాలకు చెందిన జట్లు పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ నెల 7న మధ్యాహ్నం 12.30 గంటలకు ముగింపు కార్యక్రమం నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. పోటీలకు సంబంధించిన ఏర్పాట్లను డబ్ల్యూపీఎస్ అండ్ జీఏ చీఫ్ కో-ఆర్డినేటర్, హెచ్ఓడీ (పర్సనల్) ఎన్. వేణుగోపాల్, వైస్ ప్రెసిడెంట్, ఎస్ఓ టు జీఎం ఎం. రాముడు పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.

# సీనియర్ రిపోర్టర్ తొర్రికొండ రమేష్ దినకర్మలో పాల్గొన్న టిఎస్ టిఎస్ మాజీ చైర్మన్ డా.చిరుమిల్ల రాకేష్

**సుల్తానాబాద్,అక్టోబర్ 04(జనంసాక్షి) :** పట్టణానికి చెందిన టీవీ9 రిపోర్టర్ తొర్రికొండ రమేష్ దినకర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి,వారి కుటుంబాన్ని పరామర్శించి టీఎస్ టీఎస్ మాజీ చైర్మన్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి చిరుమిళ్ళ రాకేష్ తోపాటు తాళ్లపల్లి మనోజ్ గౌడ్, గంట రాములు యాదవ్,ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గంట రాములు,సీనియర్ నాయకులు మాజీ ఎంపిటిసి సూర శ్యామ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ జూపల్లి సందీప్ రావు,సీనియర్ నాయకులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్,మేడుదుల రాజ్ కుమార్,గెల్లు సదానందం,బైరగొని ప్రభాకర్,తదితరులు ఉన్నారు.

